


ఈట్ స్ట్రీట్‌లు కాదు.. .. రక్షణ కావాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో ప్రజలకు ఈట్ స్ట్రీట్లు కాదని, రక్షణ కల్పించాలని టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన బ్లేడ్ బ్యాచ్ దాడులు, సోమవారం రాత్రి జరిగిన ఘటనలే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ధవళేశ్వరం గ్రామంలో సోమవారం రాత్రి ఒక యువకుడిని వెయ్యి రూపాయల కోసం బ్లేడ్ బ్యాచ్ దారుణంగా హత్య మార్చడం, రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని నివాసం ఎదురుబొట్లోనే చోరీ జరగడం చూస్తుంటే రక్షణ వ్యవస్థ ఉందా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ఎంఎల్ఎ ఇంటి ముందే పరిస్థితి ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు.

ఇంటర్ విద్య... అంతా మిథ్య

- వేధిస్తున్న బోధకులు, పుస్తకాల కొరత
- ప్రయోగశాలల్లో వసతుల కరువు
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు నీటిపై రాతలుగా మిగిలిపోతున్నాయి. జిల్లాలో ఇంటర్ విద్యకు అడుగడుగునా సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం పుస్తకాలు సరఫరా చేయకపోవడంతో పాత పాఠ్య పుస్తకాలతోనే ఈ ఏడాది విద్యా సంవత్సరం పూర్తి చేయాల్సిన దుస్థితి నెలకొంది. అదే విధంగా అత్యంత కీలకమైన సైన్స్ విద్యార్థులు ప్రయోగాలు చేసుకునేందుకు ప్రయోగశాలల్లో వసతులు పూర్తిగా కరువయ్యాయి. మరో నెలరోజుల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికీ ప్రాక్టికల్ తరగతులు 50 శాతం కూడా పూర్తి కాలేదు. మరోవైపు అధ్యాపకుల కొరతతో పాఠ్యాంశాలు కూడా 60 శాతం పూర్తి కాకపోవడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో ప్రభుత్వ కెజిబివి, ఎయిడెడ్ కళాశాల్లో సుమారు 15వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కోవిడ్ కారణంగా మూడేళ్లుగా విద్యాబోధన అంతంత మాత్రంగానే సాగుతోంది. 2022-23 విద్యా సంవత్సరంలో పరిస్థితులు కుదుటపడినా ఇప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆటంకాల నడుమ విద్య కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థుల్లో ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వేధిస్తున్న సమస్యలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో విద్యార్థులు పలు సమస్యలు వేధిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ కళాశాలలను నేటికీ పక్కా భవనాలు లేవు. భవనాలున్నా కొన్నింటిలో ప్రాక్టికల్ చేసుకునేందుకు సరైన ల్యాబులు లేవు. మార్చి 15 నుంచి 28వతేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ప్రాక్టికల్స్ ప్రారంభం కానున్నప్పటికీ ప్రయోగాలకు వసతులు కరువయ్యాయి. ఆలస్యంగా తరగతులు ప్రారంభం, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విలీనం, సబ్జెక్ట్ అధ్యాపకుల కొరత తదితర కారణాలు ఇంటర్ చదువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రెగ్యులర్ అధ్యాపకుల బదిలీల పేరుతో ఒప్పంద అధ్యాపకుల తొలగించడం, వీరిని తిరిగి సరైన స్థానాల్లో నియమించకపోవడంతో విద్యార్థులకు బోధించేవారు లేక కొన్ని కళాశాలలు వెలవెలబోతున్నాయి. విద్యాసంవత్సరం మధ్యలో రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలతో ఇంటర్ విద్య అస్తవ్యస్తంగా తయారైంది. రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలతో ఏర్పడిన ఖాళీల్లో కనీసం ఒప్పంద అధ్యాపకులను సర్దుబాటు చేయలేదు. దీంతో ఆయా సబ్జెక్టులు బోధించేవారు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని కళాశాలల్లో కొన్ని సబ్జెక్ట్ పోస్టులతో ఇతర పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయకపోవడంతో తరగతులన్నీ మొక్కుబడిగా సాగుతున్నాయి. మరోవైపు ప్రయోగశాలల్లో చెప్పేవారు లేకపోవడం, సరైన వసతులు ఏర్పరచకపోవడంతో సైన్స్ విద్యార్థులు బాధలు వర్ణనాతీతం.

అమలుకు నోచుకోని మండలానికో జూనియర్ కళాశాల

మండలానికో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యాభివద్ధి కోసం కృషి చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. జిల్లాలో 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. అత్యధిక కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ కూడా జరగలేదు. కొన్నింటిలో అడ్మిషన్లు ఇచ్చినప్పటికీ విద్యార్థులకు బోధన అందించేవారు లేక పోవటంతో సమీమ కళాశాలల్లోకి అడ్మిషన్లను బదిలీ చేశారు. జిల్లాలోని కెజిబివిల్లో సైతం ఇంటర్ విద్యార్థినులకు బోధించేందుకు సిబ్బంది నియామకాలను చేపట్టలేదు. ఉన్న సిబ్బందితోనే ఈ ఏడాది ఇంటర్‌ను నడిపించేశారు. ఈ నేపతిథ్యంలో ప్రాక్టికల్స్, వార్షిక పరీక్షల సమయం గడువు ముంచుకొస్తున్నా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇంటర్ విద్యపై దష్టి సారించి పరీక్షల సమయంలోనైనా ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

100 శాతం సిలబస్ పూర్తి చేశాం

ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రాక్టికల్స్, రెగ్యులర్ సిలబస్ 100 శాతం పూర్తయింది. ఫిబ్రవరి 26 నుంచి నాన్ జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నాం. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, సంక్షేమ కళాశాలల్లో 231 సెంటర్లలో నిర్వహించాలని ప్రతిపాదించాం. 32,289 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. జులైలో తరగతులు ప్రారంభం కావటంతో సకాలంలో సిలబస్ పూర్తి చేశాం.

- నర్సింహం, ఆర్ఐఒ

ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు

ఇంటర్మీడియెట్ విద్యపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు. విద్యార్థి సంఘం ఆధ్వర్యాన పాఠ్య పుస్తకాల సమస్యను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ప్రాక్టికల్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం అమలు చేస్తున్న నేపథ్యంలో ఇంటర్మీడియెట్ పాఠశాల విద్య, లేదా ఇంటర్ బోర్డులో కొనసాగుతుందా అనేదానిపై స్పష్టత ఇవ్వాలి. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా మండలానికో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.

- ఎన్.రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్

ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం

నిరంకుశ విధానాలపై ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి పేపరు మిల్లు యాజమాన్య నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రతరం చేయనున్నామని కార్మిక సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. ప్రభుత్వ స్పందన అనంతరం 20వ తేదీ నుంచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం పేపరు మిల్లు ఎదురుగా గల సిఐటియు కార్యాలయంలో 8 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడారు. పేపరుమిల్లు యాజమాన్యం పారిశ్రామిక చట్టాలను తుంగలో తొక్కి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని వివరించారు. పరంపర-2 పేరుతో యాజమాన్య ప్రతినిధి జయకృష్ణ, కార్మిక సంఘం నేత ప్రవీణ్‌చౌదరి కలిసి పోస్టులు విక్రయించి అక్రమానికి తెరలేపారన్నారు. దీంతో కార్మికులు ఏకతాటిపైకి వచ్చి ఆందోళనలు ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ నెల 10న సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. కార్మికుల ఆందోళనలకు సిపిఎం, సిపిఐ, ఇతర కార్మిక సంఘాలతో పాటు అధికార పార్టీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ఎపిఐఐసి మాజీ చైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. నిరసన దీక్షలకు మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మద్దతు తెలిపారని విరించారు. ఓవైపు అధికార యంత్రాంగం కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరుపుతోందని ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు చేపట్టిన కార్యాచరణలో నిరసన దీక్షలను సాగిస్తున్నామన్నారు. మిగిలిన కార్యాచరణను తాత్కాలిక వాయిదా వేశామని తెలిపారు. మరోవైపు పేపరు మిల్లు యాజ మాన్యం నిస్సిగ్గుగా సుమారు 40 మందికిపైగా ఈ నెల 14న ఆఫర్ లెటర్లు జారీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్మార్గ వైఖరిని పార్టీలకతీతంగా ఖండించాలని పిలుపునిచ్చారు. కార్మికులు చేపడుతున్న ఆందోళనలకు మద్దతు తెలపాలన్నారు. 12 డిమాండ్లతో నిరసన తెలుపుతున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాల్సిన స్థానంలో అర్హత, నైపుణ్యం లేని వారిని తీసుకుంటున్నారన్నారు. మూడున్నరేళ్లుగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించట్లేదన్నారు. 32 నెలలుగా వేతన అగ్రిమెంట్ లేక కార్మికులు నష్టపోతున్నారన్నారు. సంస్థ రూ.200 కోట్లకు పైగా లాభాల్లో ఉన్నా కోవిడ్ కాలంలో కట్ చేసిన అలవెన్సులను ఇవ్వట్లేదన్నారు. క్యాంటీన్ ధరలు పెంచి కార్మికుల జేబులను కొల్లగొడుతుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లను ఆపేసిందన్నారు. కోవిడ్ సోకి చనిపోయిన వారి కుటుంబాల్లో ఒక్కరికీ ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. శ్రామిక చట్టాలను తుంగలో తొక్కి లక్షల రూపాయలకు పోస్టులు విక్రయించారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెరుగుదల లేదని, వయోపరిమితిని కుదించి సీనియర్లకు అన్యాయం చేశారన్నారు. ప్రతినెలా 5వ తేదీ వేతనాలు ఇవ్వట్లేదన్నారు. ప్రభుత్వ స్పందన ఆధారంగా 20వ తేదీ తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేవరకూ పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. ఎఐటియుసి నాయకులు మధు మాట్లాడుతూ 7 రోజులుగా కార్మికులు ఆందోళనలు చేస్తుననప్పటికీ ఎంపీ భరత్ స్పందించకపోవడం శోచనీయమన్నారు. యాజమాన్య నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రాకపోతే ప్రజలు అపార్థం చేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు దాస్, రాజేష్ తదితరులు మాట్లాడారు.

19, 20, 21 తేదీల్లో ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను ఈ నెల 19, 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు ఆపరేషన్ సర్కిల్ రాజమహేంద్రవరం పర్యవేక్షక ఇంజినీర్ టివిఎస్ఎన్.మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం, కాకినాడ, జగ్గంపేట, రామచంద్రపురం,అమలాపురం, రంపచోడవరంలోని ఎస్ఇ, ఇఇ కార్యాలాయల్లో జరుగుతాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి రోజూ అన్ని డిస్కంల టారిఫ్ ఫైలింగ్‌కు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను వింటుందన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ ధరలపై సందేహాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వినియోగదారులెవరైనా పాల్గొనొచ్చన్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ కోసం స్థానిక విద్యుత్ సర్కిల్ కార్యాలయం, లేదా సమీప విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. ప్రతి రోజూ ముందుగా నమోదు చేసుకున్న వినియోగదారుల అభ్యంతరాలు విన్న తరువాత విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదు చేసుకోని వినియోగదారుల అభ్యంతరాలు వింటారన్నారు.

పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

సమీక్షా సమావేశంలో మంత్రి వనిత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి సమీక్ష సమావేవానికి పనులపై సంబంధిత శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. సిఎంతో జరిగే జిల్లా స్థాయి సమావేశం నేపథ్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో హోం మంత్రి వనిత అధ్యక్షతన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, అభివద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాధవీలత, ఎంపీ మార్గాని భరత్, ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి, వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిపాదించి చేపడుతున్న పనులు, మరింత సమర్ధవంతంగా పూర్తి చేసే క్రమంలో సూచనలు, సలహాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. నియోజక వర్గాల వారీగా పనుల పురోగతి, తయారు చేయాల్సిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టులపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని బట్టి ప్రజా ప్రతినిధులు చేసే ప్రతిపాదనలను కూడా సిఫార్సు చేయాలన్నారు. వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. మంత్రి వనిత మాట్లాడుతూ మద్దూరులంక గట్టు పటిష్టం కోసం చేసిన ప్రతిపాదన పనులు, అరికరేవుల ఎత్తి పోతల పథకం, సత్యసాయి వాటర్ స్కీమ్ కొవ్వూరు నియోజక వర్గంలో అందుబాటులోకి తీసుకురావడం, తాళ్లపూడిలో రహదారి, డ్రెయినేజీ తదితర ప్రతిపాదిత పనులపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన, చేపట్టాల్సిన అవసరమైన పనులు, నిధుల కేటాయింపు, ఖర్చులు, భవిష్యత్తు కార్యాచరణపై ఎంపీ మార్గని భరత్‌రామ్ సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం గోదావరి బండ్, ఇతర అభివృద్ధి పనులు కోసం ప్రతిపాదించిన రూ.80 కోట్ల రూ.22 కోట్ల నిధులు విడుదల చేశారని అధికారులు తెలిపారు. ఆవ ఛానల్, గోదావరి బండ్ అభివద్ధి పనులు, తొర్రేడు ముంపు సమస్య నివారణ, పొట్టిలంక వంతెన, వేమగిరి రహదారి విస్తరణ, అనపర్తి నియోజక వర్గంలో కెనాల్ రోడ్ పనులు, రంగంపేట - సింగం పేట రహదారి, పెద్దాపురం ఎడిబి రహదారి పనులపై చర్చించారు. ఈ సమావేశంలో జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు, మైన్స్ ఎడి ఎం.విష్ణువర్ధన్, జిల్లా హౌసింగ్ అధికారి బి.తారాచంద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ యువజన ఉత్సవాల్లో

ప్రదీప్ బృందానికి తృతీయ స్థానం

ప్రజాశక్తి - కడియం

కర్ణాటకలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన 26వ జాతీయ యువజనోత్సవాల్లో కడియపులంకకు చెందిన కర్రి ప్రదీప్ బృందానికి తృతీయ స్థానం దక్కింది. వారం రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్నారు. ఈ వేడుకల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సాహస కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. జాతీయ సమగ్రతను పెంపొందించడానికి ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో కర్రి ప్రదీప్ బృందానికి అఖిల భారత స్థాయిలో మూడవ బహుమతి దక్కింది. వారు తయారుచేసిన బొంగు చికెన్‌కు ఈ బహుమతి లభించింది. మొదటి బహుమతి హిమాచల్ ప్రదేశ్‌కు, రెండో బహుమతి కేరళ జట్టు దక్కించుకున్నాయి. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాల్లో వారు ఈ బహుమతిని అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఈ బృందానికి అభినందనలు తెలిపారు.



యువజనోత్సవాల్లో ప్రదీప్ బృందం

యాచకులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ పూర్తయిన సందర్భంగా సభ్యుడు జావెద్ సౌజన్యంతో సమకూర్చిన దుప్పట్లను పట్టణ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న యాచకులకు పంపిణీ చేశారు. ఇటీవల కాలంలో చలి ఎక్కువగా ఉండటంతో స్పందించిన జావెద్ కొంతమంది విలేకరులతో కలిసి వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వసంతరాజు, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నాటి ఉపాధ్యాయులతో 1994-95 పదోతరగతి విద్యార్థులు

అ'పూర్వ' కలయిక...

ప్రజాశక్తి - తాళ్లపూడి

వారంతో శ్రీ పరసపద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదోతరగతి విద్యార్థులు. దాదాపు 28 ఏళ్ల అనంతరం మళ్లీ కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు పాత స్నేహితులను కలుసుకునేందుకు రెక్కలుకట్టుకు వాలారు. ఇతర దేశాల నుంచి వచ్చిన వారు కూడా ఇందులో ఉన్నారు. యోగక్షేమాలు తెలుసుకుంటూ, అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు పరస రాధాకృష్ణ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఎంతటి ఉన్నత స్థితిలో, ఎక్కడో దూరంగా ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం పూర్వపు విద్యార్థులు కలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్‌కుమార్‌ను, ఆనాటి ఉపాధ్యాయులు కెఎస్.రామకృష్ణశర్మ, సిహెచ్.ఆంజనేయులు, విశ్వనాథ శర్మ, రాజు, సుబ్బారావు, అర్జున్ రావులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.



బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు, ముఖ్యఅతిథులు,క్రీడాకారులు

క్రీడలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

యువత చెడు వ్యసనాలకు, జూదాలకు బానిస కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడల వైపు దృష్టి సారించాలని పలువురు వక్తలు అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా అన్నదేవరపేటలో నిర్వహించిన సంప్రదాయ క్రీడల పోటీల్లో విజేలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్ విజేతగా నిలిచిని మలకపల్లి జట్టుకు రూ.15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బ్రాహ్మణగూడెం జట్టుకు రూ.10వేలు, తృతీయ స్థానంలో నిలిచిన ధర్మవరం జట్టుకు రూ.5వేల నగదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మరిన్ని క్రీడా పోటీలను నిర్వహి స్తామన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

సంక్రాంతి సందర్భంగా నిరుపేదలకు మానవత సంస్థ కార్యదర్శి సాయన సుబ్బారావు బియ్యం, పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆర్థిక సాయం అందించారు. ఆయన మాట్లాడుతూ పేదలను, నిరాశ్రయులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. అలాగే పేదలకు వస్త్ర దానం, అన్నదానం నిర్వహించారు.

కొనసాగుతున్న ఈ-పంట నమోదు

ప్రజాశక్తి -కోరుకొండ

మండలంలో ఈ-పంట నమోదు కొనసాగుతుందని ఎడిఎ మల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలు గ్రామాల్లోని వరి, మొక్కజొన్న పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకు కనీస మద్దతు ధర, క్రాప్ ఇన్సూరెన్స్ వంటివి ఒదుతాయన్నారు. ప్రతి రైతు తప్పకుండా ఈ- పంట నమోదు చేసుకోవాలన్నారు.

కార్టూ'నిజం'




వాల్తేరు వీరయ్యతోనే అసలైన సంక్రాంతి

సినీ ఎడిటర్ చోటా కె.ప్రసాద్

ప్రజాశక్తి - కడియం

రెండు దశాబ్దాలుగా సినీ రంగంలో ఉన్నప్పటికీ, తాను ఈ సంవత్సరమే అసలైన సంక్రాంతి 'వాల్తేరు వీరయ్య' సినిమా ద్వారా జరుపుకుంటున్నానని కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన సినీ ఎడిటర్ చోటా కె.ప్రసాద్ తెలిపారు. వాల్తేరు వీరయ్యకు ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్లలో అద్భుతమైన కలెక్షన్లు సాధించడంతో ప్రసాద్‌కు మంచి గుర్తింపు వచ్చింది. సంక్రాంతికి ఆయన స్వగ్రామమైన దుళ్ల వచ్చారు. ఈ సదంర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతి పండుగకు ప్రతి ఏటా స్వగ్రామం వస్తానని తెలిపారు. కాని అసలైన సంక్రాంతి ఈ ఏడాదే జరుపుకుంటున్నానని ఆనందం వ్యక్తం చేసారు. సినీ రంగంలో ప్రముఖ కెమెరామెన్లు చోటా కె.నాయుడు, శ్యామ్ కె.నాయుడు ఆయనకు స్వయానా చిన్నాన్నలు. బాల్యం నుంచి ప్రసాద్ చిరంజీవి అభిమాని. సినీ రంగంలో ప్రవేశించాలనేది ఆయన కోరిక. చోటా కె.నాయుడు అందించిన సహకారంతో ఆయన కోరిక నెరవేరింది. అంచలంచెలుగా ఎదుగుతూ ఆయన ఎడిటర్ స్థిరపడ్డారు. సినిమాలు ఫిల్మ్(రీల్స్) నుంచి డిజిటల్‌గా మారే సమయంలో ఎడిటింగ్‌లో నైపుణ్యం సాధించారు. ప్రముఖ ఎడిటర్ గౌతమ్ రాజు వద్ద అసిస్టెంట్ ఎడిటర్‌గా ఎనిమిదేళ్ల పాటు పనిచేశారు. సుమారు 150 సినిమాలకు ఎడిటింగ్ షెడ్యూల్లో కీలక పాత్ర పోషించారు. అందులో ఎన్నో అద్భుత విజయాలు అందుకున్న సినిమాలు ఉన్నాయి. తర్వాత ఆయనే ఎడిటర్‌గా మారారు. ఇప్పటి వరకు 36 సినిమాలకు ఎడిటర్‌గా వ్యవహరించారు. తాజాగా విడుదలైన వాల్తేరు వీరయ్య సినిమా ఎడిటింగ్ మెగాస్టార్ చిరంజీవితో పాటు సినీరంగ ప్రముఖులను ఆకర్షించింది. ఆ సినిమా ప్రేక్షకులను అలరింప చేయడంలో ప్రసాద్ ఎడిటింగ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటుంది. ఎక్కడకి పోతావు చిన్నవాడా, దువ్వాడ జగన్నాధం, గద్దలకొండ గణేష్, నాంది వంటి సినిమాలు కూడా ఆయన ఎడిటింగ్ చేసిన వాటిలో ఉన్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, చిరంజీవి అభిమానులు ప్రసాద్‌ను సత్కారాలతో ముంచెత్తుతున్నారు.



కుటుంబ సభ్యులతో ఎడిటర్ చోటా కె.ప్రసాద్

ప్రజాశక్తి
www.prajasakti.com



- సమావేశంలో మాట్లాడుతున్న రాజా

చంద్రమాంపల్లిలో 24 నుంచి నాటిక పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం చంద్రమాంపల్లిలో ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల చతుర్థ నాటికల పోటీ నిర్వహిస్తున్నట్లు స్నేహ ఆర్ట్స్ అధ్యక్షుడు గొందేసి రాజా అన్నారు. మంగళ వారం చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ కార్యదర్శి ఇంధన బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్స రాలుగా ఈనాటిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నాలుగవ సంవత్సరం కూడా ఈ పోటీలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆహ్వాన నాటిక పోటీల ప్రారంభ కార్యక్రమంలో జడ్‌పి డిప్యూటీ సీఈవో రమణారెడ్డి పాల్గొంటారన్నారు. 24 న సూపర్ స్టార్ కృష్ణ కళా ప్రాంగణంలో విశాఖపట్నం చైతన్య కళా స్రవంతి వారి " గుడి వెనుక నా స్వామి, సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారి 'దారుణం' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 25 న రెబల్ స్టార్ కృష్ణంరాజు కళా ప్రాంగణంలో శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి "గమ్యస్థానం వైపు", అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి 'రెండు నిజాల మధ్య', శ్రీ సాంప్రదాయ థియేటర్స్ చిలకలూరిపేట వారి 'నాన్నా నేనొచ్చేస్తా' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 26 న సినినటుడు సీతారామశాస్త్రి కళా ప్రాంగణంలో కళాంజలి హైదరాబాద్ వారి 'మనిషి మంచోడే', శ్రీ సాయి కార్తీక్ క్రియేషన్స్ కాకినాడ వారి 'రాయి' నాటికలు, 'స్నేహ ఆర్ట్స్ చంద్రమాంపల్లి వారి "ఆ రోజు కోసం" ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. సమావేశంలో గౌరవ సలహా దారులు కొత్తెం స్వామినాథన్, గౌరవాధ్యక్షులు గోగులపాటి సీతారామస్వామి, ఇంధన బ్రహ్మానందం, ఉపాధ్యక్షులు దేవాడ పాపేశ్వరరావు, సహాయ కార్యదర్శి మంతెన సత్తిబాబు, కోశాధికారి మానేపల్లి రవీంద్ర, కేదారి నాగేశ్వరరావు, గొందేశి సత్యా నందం, మంతెన సత్యనారాయణ (పండు), నూతల మంతెన నానాజీ, పాలాని సత్తిబాబు, కురుమెళ్ల శ్రీనివాస్, కర్రి స్వామి, మాగాపు నాగేశ్వరరావు, కంటి బోయిన ప్రసాద్, జ్యోతుల దొరబాబు, సమ్మెట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు

నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 6 తరగతి ప్రవేశానికి ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని నవోదయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు.ప్రస్తుత కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లల పరిధిలోని 43 మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ మూడు జిల్లాల పరిధిలో 45 సెంటర్లలో ఏప్రిల్ 29న పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ విద్యాలయంలో విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత ఆధునిక విద్య, అత్యాధునిక సదుపాయాలతో కూడిన వసతి, పౌష్టికాహారంతో, క్రీడలు, సంగీతం, స్కౌట్స్ అండ్ గైడ్స్, కంప్యూటర్ శిక్షణ, జేఈఈ, ఎన్‌ఈఈటీలకు ప్రత్యేక శిక్షణ తదితర అంశాలు నవోదయ ప్రత్యేకత అని రామిరెడ్డి తెలిపారు.



టిడిపి అధినేత చంద్రబాబు, లోకేషన్ కలిసిన ఎంఎల్ఎ చినరాజప్ప, తనయుడు రంగనాగ్ లు

యువగళం పాదయాత్రకు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - సామర్లకోటరూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ ఈ నెల 27నుండి ప్రారంభించనున్న యువగళం పాదయాత్రకు సంపూర్ణ మద్దతి స్తున్నట్లు పెద్దాపురం ఎంఎల్ఎ మాజీ మంత్రి నిమ్మకాయ చినరాజప్ప ప్రకటించారు. ఈ మేరకు సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మాజీ మంత్రి నారా లోకేష్‌లను విజయవాడాలో చినరాజప్ప కలిసి మాట్లాడారు. నియోజవర్గంలో పాదయాత్ర విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చినరాజప్ప చెప్పారు. ఆయన వెంట తనయుడు నిమ్మకాయల రంగనాగ్ తదితరులు ఉన్నారు.

20 నుంచి గంధోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మతసామరస్యానికి ప్రతీకగా పెద్దాపురం పట్టణంలో కొనసాగుతున్న షేక్ మదీనా పాచ్చా,షా రహమత్ తులా ఔలియా వార్ల గంధోత్సవం ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతుందని దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ లాయక్ ఆలీ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిందువులు 9 మూరల నవాబుగా, ముస్లిములు నౌ గజ్ వలీ బాబాగా పిలుచుకునే ఈ దర్గా గంధోత్సవంలో అధిక సంఖ్యలో అన్ని మతాలవారు పాల్గొంటారన్నారు. అనాదిగా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఈ గంధోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 20న అంజుమన్ వ్యవస్థాపకులు ఎంఎ సత్తార్ ఇంటి నుండి గంధం ఊరేగింపు మేళ తాళాలతో ప్రారంభమై దర్గాకు చేరుకుంటుందన్నారు. ఈ ఉత్సవంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి (బాబు), , మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి,, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు గోలి రామారావు, మట్టే శ్రీనివాస్‌లు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జనాబ్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొంటారన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రమణ

భూహక్కు పత్రాల పంపిణీ వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భూ హక్కు పత్రాల పంపణీ ప్రక్రియ వేగంతం చేయాలని కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ అధికారులను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వేకి సంబంధించి కాకినాడ డివిజన్ తహశీల్దారులతో మంగళవారం ఆయన డివిజనల్ స్థాయి సమావేశం నిర్వహిచారు. డివిజన్ పరిధిలో జగనన్న శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీకి సంబంధించి 42,637 మందికి భూ హక్కు మంజూరయిందని, ఇప్పటివరకు 28,880మంది వరకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ పత్రాలు ఈకేవైసీతో అను సంధానం చేసి పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్లు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌లు కార్యాలయ పరిపాలన అధికారి వరహాలయ్య పాల్గొన్నారు.

బాధితురాలికి శివన్నారాయణ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు



బాధితురాలికి సహాయం అందిస్తున్న శివన్నారాయణ

దీర్ఘకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాదితురాలకి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ముమ్మిడి వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. కాకినాడ జిల్లా ఉప్పంగల గ్రామ పంచాయతీ, తెలుగోడి పాలెంలో పేద కుటుంబానికి చెందిన కె.కళ్యాణి గత కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతూండటంతో మహిళకు ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు, స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు శివన్నా రాయణ స్పందించారు. మంగళవారం బాధితురాలి స్వగృహనికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహకారం అందజేశారు. ఇంకా వైద్య సహాయానికి అవసరమగు కొంత ఆర్థిక ఏర్పాటును చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట దడాల సువర్ణలత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు కాకినాడలోని జిల్లా పరిషత్ బాలయోగి సమావేశ మంది రంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు జడ్‌పి సిఇఒ ఎన్‌వి సత్యనారాయణ తెలి పారు. కార్యక్రమానికి నాలుగు జిల్లాల అధికారులందరూ తప్పకుండా పాల్గొనాలని ఆయన తెలిపారు.

గుండెపోటుతో ఎంపిడిఒ రామారావమృతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి



ఎంపిడిఒ రామారావు ఫైల్

గుండెపోటుతో కొత్తపల్లి ఎంపీడీవో నంబూరి రామారావు సోమవారం రాత్రి కాకినాడ తన స్వగహం వద్ద మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు ఆనల్ సుదర్శన్, సర్పంచులు కర్రి చిన్నారావు, పాలని దొరబాబు, ఉమ్మడి మేరీ జాన్, నాయకులు దాకే రాజ్ కుమార్ తదితరులు రామారావు పార్థిక దేహన్ని సందర్శించి నివాళు లర్పించారు.



మాల మాస్టీలను సత్కరిస్తున్న వడ్డి ఏడుకొండలు

మాలమాస్టీలకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సంక్రాంతి అనంతరం గ్రామాల్లో తిరిగి బలపరాక్రమాలతో ప్రజలని అల రించిన మాల మాస్టీలకు విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడు కొండలు ఘనంగా సత్కరించారు. సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్ గ్రామంలో మాల మాస్టీలను ఆయన దుశాలువ పూలమాలతో సత్కరించారు.

పేకాట శిబిరం పై దాడి

ప్రజాశక్తి - కరప

పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్టు కరప ఎస్ఐ ఎన్.రామకష్ణ తెలిపారు. అరట్లకట్ట గ్రామ శివారున పేకాట ఆడుతన్నారన్న సమా చారంతో ఎస్ఐ పోలీస్ సిబ్బందితో శిబిరం పై దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.13,680 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- ఎస్‌పి రవింద్రనాథ్ బాబు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



జెఎన్‌టియుకెలో స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు, వీసీ ప్రసాదరాజు

ఆంధ్ర రాష్ట్ర లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఈ నెల 22న వచ్చే ఆదివారం నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాటుల, బందోబస్త్ ఏర్పాట్ల విషయమై ఎస్.పి. ఎం. రవీంద్రనాథ్ బాబు పోలీస్ అధికారులు, స్టేట్, రీజనల్ కోఆర్డినేటర్‌లు, రెవెన్యూ అధికారులు, ఆర్‌టిసి అధికారులు, జిల్లా మెడికల్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షలకు హాజరైయ్యే అభ్యర్థులకు రక్షణ, ట్రాఫిక్, ప్రయాణ సౌకర్యాలు, పరీక్ష కేంద్రాలు వద్ద అభ్యర్థులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలపై అధికారు లకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీని వాస్ మాట్లాడుతూ పరీక్ష రోజున జిల్లా నలు మూలల నుండి బస్సుసర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతిప్రభ మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి, అంబులెన్సులను సిద్ధంగా ఉంచడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పరీక్షలు నిర్వహించు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించ వలసిన నియమ నిబంధనలపై జిల్లా లోని పోలీస్ అధికారులకు ఎస్.పి. పలు సూచనలు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్టు పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్.పి. పాటు, రాష్ట్ర స్థాయి పరీక్షల కన్వీనర్ ప్రొఫెసర్ సాయి బాబు కో-కన్వీనర్ ప్రొఫెసర్ శివ నాగరాజు, కాకినాడ జిల్లా కు పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీనివాస్, అదనపు ఎస్.పి. (అడ్మిన్) పి. శ్రీనివాస్, అదనపు ఎస్.పి, బి. సత్యనారాయణ, కాకి నాడ ఆర్.డి.ఓ. బి.వి.రమణ, పెద్దాపురం ఆర్.డి.ఒ. జె.సీతా రామా రావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి. ఎం.అంబికా ప్రసాద్, కాకినాడ డి.ఎస్.పి. పి.మురళీకృష్ణారెడ్డి, సిఐలు పాల్గొన్నారు.

పరీక్షాపత్రాల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ఎస్‌సిటీ పోలీస్ కానిస్టేబుల్స్ స్క్రీనింగ్ రాత పరీక్షకు సంబంధించిన పరీక్ష పత్రాలను జెఎన్‌టియుకెలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమల్‌లలో భద్రపరిచారు. ఈ నేపథ్యంలో మంగళవారం జెఎన్‌టియుకెలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు, వీసీ ప్రసాద్ రాజుతో కలిసి పరిశీలించి, ఆర్మ్‌డ్ గార్డులకు పలు సూచనలు చేశారు. పరీక్ష పత్రాలను భద్రపరచడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఎస్‌పి తెలిపారు.

23 నుంచి గోవాలో స్మార్ట్ సిటీల వర్క్ షాప్

- ఐసీసీసీ పనితీరుపై చర్చకు హాజరుకానున్న కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కేంద్ర పట్టణాభివద్ధి, గహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీలలో గోవాలో డేటా అండ్ టెక్నాలజీపై వర్క్ షాప్ జరగనుంది. దేశంలోని 100 స్మార్ట్ సిటీ నగరాలకు సంబంధించిన సీఈవోలు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి కూనల్ కుమార్ పర్యవేక్షణలోఈ సదస్సు జరగనుంది. కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈవో, ఎండి కె.రమేష్ గోవా సదస్సుకు హాజరు కాను న్నారు. ఈ సదస్సులో అనేక స్మార్ట్ సిటీ నగరాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్స్ (ఐసీసీసీ) పనితీరు, ప్రయోజనాలు, మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై గోవా వేదికగా సీఈవోలు అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు ద్వారా వ్యక్తమైన అభిప్రాయాలను క్రోడీకరించి ఐసీసీసీలను మరింత పటిష్ట వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడమే ఈ వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు చెప్పారు.

రూ 98 కోట్లతో కాకినాడలో....

జిల్లా కేంద్రం కాకినాడలో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) అత్యంత సమర్థవంతంగా పనిచేస్తోంది. స్మార్ట్ సిటీలో ఎంపిక చేసిన ముఖ్యమైన 350 ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇవన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానంగా పనిచేసేలా రూపకల్పన చేశారు. కాకినాడ సిటీలోని ట్రాఫిక్ లైట్లను కూడా సీసీసీ పర్యవేక్షిస్తోంది. దాదాపు 470 ప్రాంతాల్లో వైఫై నెట్వర్క్‌ను అందుబాటులోకి తెచ్చారు. వాతా వరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచెప్పేలా నగరంలోని 12 చోట్ల ఎన్విరాన్మెంట్ సెన్సార్లు కూడా పనిచేస్తున్నాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన పబ్లిక్ కాల్ సెంటర్ ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తోంది. వీటన్నింటినీ గోవాలో జరిగే వర్క్ షాప్ లో స్మార్ట్ సిటీ సీఈవో రమేష్ వివరించనున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కాంద్రకోట గ్రామానికి చెందిన పల్లా గణపతి అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు వీర రాఘవ, గవరసాన సాయిలతో కలిపి మోటార్ బైక్ పై ఈ నెల 16వ తేదీన కాకినాడ వెళ్లి రాత్రి సమయంలో తిరిగి తమ స్వగ్రామం వెళ్తుతున్నాడు. పెద్దాపురం శివారు గుడివాడ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో బైకు ఢీకొన్నాయని పోలీసులు తెలిపారు. ఈ ప్రమా దంలో బైక్‌పై వెళతున్న . గాయపడిన ముగ్గురిని పెద్దాపురం ప్రభుత్వా సుపత్రికి తీసుకు వెళతుండగా దారిలో గణపతి మృతి చెందినట్టు తెలి పారు. మిగిలిన ఇద్దరికీ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జిల్లా ఆసుపత్రికి తరలించా రన్నారు. ఎస్ఐ వి.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. ప్రమాద వార్త తెలుసుకున్న రాష్ట్ర గహనిర్మాణ సంస్థ చైర్మన్, దవులూరి దొరబాబు క్షతగాత్రు లను పరామర్శించారు. సమా ధానం గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని దొరబాబు మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున దొరబాబు



పుట్టిన దూడతో రైతు మోహన్‌రెడ్డి

జొన్నాడలో 'సహివాల్' ఆవుదూడ జననం

ప్రజాశక్తి-ఆలమూరు

జొన్నాడ గ్రామ ఉపసర్పంచ్, పాడి రైతు నాంద్ర నాగ మోహన్రెడ్డి పశు సంతతిలో అరుదైన ఆవు దూడ సాహివాల్ జన్మించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పశుసంపద అత్యంత అరుదుగాను పాకిస్తాన్, పంజాబ్ సరిహద్దులలో రైతుల వద్ద పెరుగుతుందన్నారు. ఉత్తమ దేశీయ జాతులలో ఒకటైన ఈ అరుదైన దేశవాళీ ఆవు జాతి పేరు సాహివాల్ అన్నారు. ఆవు పెయ్యి దూడ సంక్రాంతి రోజులలో తమ పశువుల మకాంలో జన్మించడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్థానిక పశు వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇవి బలమైన వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయన్నారు. సాధారణ వ్యాధులతో పాటుగా తీవ్రమైన వేడిని తట్టుకోగలుగుతాయన్నారు. అలాగే వీటి నుండి పాలు దిగుబడి అధికంగానే ఉంటుందన్నారు. అందుకే వీటి రైతులు పెంచేందుకు తమ మకాంలో ఇష్టపడతారన్నారు.

విద్యుత్ స్తంభంపై పాదుల తొలగింపు

ప్రజాశక్తి-మండపేట



పాదులు తొలగిస్తున్న దృశ్యం

పట్టణంలో ఎమ్ఎల్ఎ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలో విద్యుత్ స్తంభానికి పాదులు నిం డుగా అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ వైర్లకు పాదుల తీగలకు తాకితే వాటి ద్వా రా విద్యుత్ ప్రవాహం రావచ్చని 'ప్రజాశక్తి ' కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. పాదుల తీగలను తొలగించారు. స్థానికులు హర్షం వ్యక్తంచేశారు

వేలచింతలగూడెంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి- గోపాలపురం

వేలచింతలగూడెంలో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. సినీనటులు, సినీ గాయకులు, జబర్దస్త్ కళాకారులు సందడి చేశారు. ప్రముఖ యాంకర్స్ శ్యామల, రవి, గాయకులు గీతా మాధురి, శ్రావణి భార్గవి, వాగ్దేవి, సాకేత్, అరుణ్, హనుమాన్ జబర్దస్త్ సద్దాం టీం స్కిట్లతో అలరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు తదితరులు హాజరయ్యారు. ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ప్రతినిధి గంట మధుకృష్ణ, గ్రామ పెద్దలు, సంక్రాంతి సంబరాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

144 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రత్నకుమారి

అంగర పిహెచ్ సి పరిధిలోని కపిలేశ్వ రపురం శివారు నారాయణ లంక రామాలయం వద్ద మంగళ వారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరంలో మంగళవారం 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ సాకా శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్ పిఎస్ ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జె.అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ఎఫ్‌పిసి బృందం గర్భిణులు, చిన్నారులకు, వద్ధులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేస్తామన్నారు. కార్య క్రమా నికి వచ్చిన గర్భిణులు, వృద్ధులు, బాలింతలకు కార్యక్రమ ప్రాము ఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి పి.దివ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు టి.రామకృష్ణారావు, వి.వెం కటేశ్వర్లు, ఎఎన్ఎంలు పి.శిరోమణి, పి.ఝాన్సీ భాయ్, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

24న వర్గీకరణ కోసం నిరసనలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఈ నెల 24న ఎమ్ఆర్‌పిఎస్, ఎమ్ఎస్ పార్టీలు కలిసి నియోజకవర్గ స్థాయి బి జె పి నాయకుల ఇంటి వద్దకు వెళ్లి వర్గీకరణ అమలు చేయించాలని నిరసనలు తెలియజేస్తామని ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్ పార్టీలు నాయకులు అన్నారు. ఎస్‌సి వర్గీకరణ అంశంపై మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మంగళవారం జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ కన్వీనర్ ఎస్.భైరవమూర్తి, మండల కన్వీనర్ వి.వెంకటేశ్వరరావు ఐ.పోలవరం, ముమ్మిడివరం ఎమ్ఎస్ పార్టీ మండల కన్వీనర్లు ముమ్మివరపు విక్రమ్, అయినవిల్లి నాగరాజు కలిసి బిజెపి మండల అధ్యక్షులు రాయపురెడ్డి భైరవమూర్తికి వినతిపత్రం అందజేశారు.



జాతీయ రహదారిలో బైక్, కారు ఢీకొన్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకులకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని బుర్రిలంక జాతీయ రహదారిలో మంగళవారం మోటార్ సైకిల్, కారు ఢీకొన్న సంఘటనలో తండ్రీకొడుకులు తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు సమాచారంతో 108 వాహనంలో క్షతగాత్రులను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి పరిస్థితి విషమంగా వున్నట్లు కడియం పోలీసులు తెలిపారు.

96 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన



స్వాధీనం చేసుకున్న మద్యంసీసాలు

కాట్రేనికోన మండలం బలుసు తిప్పలో మోటార్ సైకిల్ పై యానానికి చెందిన అక్రమంగా తరలిస్తున్న 96 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాలువ గట్టు రోడ్డులో బైక్ మీద తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.

పేకాడుతున్న ఇద్దరు అరెస్ట్

అలాగే కందికుప్ప గ్రామంలో పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి రూ.21,500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహారాజశ్రీ తణుకు సబ్ కోర్టు వారి కోర్టులో

ఈ.పి.నెం. 25 ఆఫ్ 2020
ఇన్ ఓ.ఎస్.నెం. 289 ఆఫ్ 2012

బిట్వీన్:
కొత్త వీరభద్రారావు
...పిటీషనరు / వాది / డి. హెచ్. ఆర్
అండ్
1) శ్రీ బోండా సత్యనారాయణ
2) శ్రీమతి బేతలం శ్రీ వెంకట సత్యామహాలక్ష్మి అండ్ వగైరా
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు / జె.డి.ఆర్స్

శ్రీ బోండా సత్యనారాయణ, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, 45 సం॥లు, బిజినెస్, సాయిబాబా టెంపల్ దగ్గర, రావులపాలెం, తూ॥గో॥ జిల్లా తణుకు సబ్ కోర్టు జడ్జి కోర్టు పరిధి.

పిటీషనర్ / డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు గ్రంథంలో పిటీషనరు, మిమ్ములను 1వ ప్రతివాది (జె.డి.ఆర్స్) చూపించునందున, పిటీషను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు సేల్ నోటీసు ఆర్డరు వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీరు **23-01-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరు అయ్యి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలియజేసుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
తణుకు, **ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
13-1-23. అడ్వకేట్, తణుకు.

72 మందిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏలేశ్వరం పోలీసులు 70 మందిపై పలు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ మాట్లా డుతూ కోడి కత్తులు తయారు చేసే వారిని 25 మందిని అదుపులోకి తీసుకుని వారి నుండి 100 కత్తులు స్వాధీనం చేసుకుని తహశీ ల్దారు వద్ద బైండోవర్ చేశామన్నారు. సంక్రాంతి మూడు రోజులు కోడి పందాలు, గుండాట ఆడే వారిని 30 మంది మీద కేసులు నమోదు చేసి, గుండాట బోర్డులు ధ్వంసం చేసి, కోళ్ల కత్తులు నగదు స్వాధీనం చేసుకుని మరో 17 కేసులు నమోదు చేశామ న్నారు.

పాన్ షాప్ దగ్ధం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట రాజానగరం ఏడిబి రోడ్‌లో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో రాక్ సిరామిక్ ఫ్యాక్టరీ ఎదురుగా ఒక పాన్ షాప్ దగ్ధమై సుమారు రూ.70 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని పెద్దాపురం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీహరి జగన్నాథం తెలిపారు. సోమవారం సాయంత్రం 5:30 గంటలకు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ క్యూట్ వల్ల పాన్ షాప్ ప్రమాదానికి గురైందని బాధితుని సమా చారం మేరకు తన సిబ్బందితో సంఘ టన స్థలానికి చేరుకుని మంటలను అదుపు లోకి తెచ్చారు. బాధితుడు ఈశ్వరపు వాసు మాట్లాడుతూ సంక్రాంతి వేళ ఉపాధి పోయిందని వాపోయాడు.

In The Court Of The Vth Additional Junior Civil Judge : Kakinada
I.A.No. 289/2022
in O.S.No. 716/2022

Devabhakthuni Ramesh Babu
...Petitioner /Plaintiff
AND
Siripurapu Ramakoteswara Rao
...Respondent /Defendant

TO:
Siripurapu Ramakoteswara Rao, S/o. Venkatachari, D.No. 8-22-25, Seetharamalasya enclave, Gandhi Nagar, Kakinada.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **23-01-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

In The Court Of The Vth Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 716/2022

Devabhakthuni Ramesh Babu
...Plaintiff
AND
Siripurapu Ramakoteswara Rao
...Defendant

TO:
Siripurapu Ramakoteswara Rao, S/o. Venkatachari, D.No. 8-22-25, Seetharamalasya enclave, Gandhi Nagar, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.23-01-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.A.No.290/2022, I.A.No.291/2022
O.S.No.1008/2022

Between:
Kandaregula Kamala Koteswara Rao, S/o. Krishna Murthy
...Petitioner /Plaintiff
AND
1) Bollapugada Parvathi Devi, W/o. Venkata Subbarao, R/o. D.No. 59-13-08, P&T Colony, Rajahmundry, E.G.Dist.
...Respondent No.1 /Defendant No.1

పై నెంబరు దావాలో గల పిటీషన్ నెంబరు ఐ.ఎ.నెం.290/2022 మరియు ఐ.ఎ.నెం. 291/2022 నందు మీరు రెస్పాండెంటు నెం.1 అయి ఉన్నారు. మరియు దావాలో ప్రతివాది నెం.1 అయి ఉన్నారు. మీకు పిటీషనర్ కోర్టు ద్వారా ఎన్నిసార్లు పిటీషన్‌నోటీసులు పంపించినను మరియు దావాలో వాది కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయు చున్నందున సదరు విషయము కోర్టు వారికి పిటీషన్ పూర్వకంగా తెలపగా కోర్టు వారు సదరు పిటీషనును ఆమోదించగా సదరు విషయమై ఈ యొక్క న్యూస్ పేపరు ద్వారా మీకు ఈ నోటీసులు విషయము తెలియజేయుటకు మరియు తదుపరి వాయిదా అనగా **ది.08-02-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు** మీరు **(బొల్లపుగడ పార్వతి దేవి) స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలోను, పిటీషనులోను ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేనిచో సదరు దావా గ్రంథమునందు మరియు మీ పిటీషనులో మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.సత్యనారాయణ
రాజమండ్రి, అడ్వకేట్,
17-1-23. రాజమండ్రి.సెల్:9381677687